

సబ్‌స్టేషన్‌కు ఎంఎల్‌ఎ శంకుస్థాపన

ప్రజాశక్తి - పెరవలి

మండలంలోని మల్లేశ్వరం పంచాయతీ పరిధిలో ఉన్న ఎస్‌విఆర్ స్పిన్నింగ్ మిల్ పక్కన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్‌నాయుడు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అరెకరం భూమిని వంక రాజకుమారి సబ్ స్టేషన్ నిర్మాణం కోసం దానం ఇచ్చారన్నారు. దీని వల్ల లో ఒల్టేజీ సమస్య తీరుతుందన్నారు. జనవరి నెలాఖరులోపు సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొలిశెట్టి రత్నమాల, ఎంపిటిసి సభ్యులు కోటిపల్లి దేవికరాణి, మాజీ ఎంపిపి కోటిపల్లి మురళీకృష్ణ, ఉప సర్పంచ్ బొలిశెట్టి పట్టాభి రామారావు, ఎమ్‌డి వంక రాజకుమారి, జెఎండి వంక రఘువీర్ రవళి, ఎంపిపి కె.సీతారాంప్రసాద్, వైసిపి మండల అధ్యక్షులు వీరమల్లు సత్యనారాయణ ఎడి పి.శ్రీధర్, ఇఇ బి.వీరభద్రరావు పాల్గొన్నారు.

తుపానుతో రైతుల బెంబేలు

- ఇప్పటికే పలుచోట్ల తేలికపాటి జల్లులు
- ఒబ్బిడి చేసుకునే పనిలో అన్నదాతలు
- జిల్లా అధికారుల అప్రమత్తం
- కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తుపాను హెచ్చరికల నేపథ్యంలో అన్నదాతలు బెంబేలెత్తుతున్నారు. ఖరీఫ్ పంట చేతికందొచ్చే సమయంలో తుపాను వార్తలు వారికి కలవరానికి గురిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల నేపథ్యంలో ఐఎండి అంచనాల ప్రకారం ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండం శనివారం నాటికి తీవ్రవాయుగుండంగా బలపడనుందని తరువాత తుపానుగా మారుతుందని అధికారులు చెబుతున్నారు. దీని ప్రభావంతో ఆదివారం నుంచి మంగళవారం వరకు తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు, అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కుస్తాయని చెబుతున్నారు. మంగళవారం అక్కడక్కడ అతితీవ్ర భారీ వర్షాలు నమోదైయ్యే అవకాశం ఉన్నట్లు తెలిపారు. ఆదివారం నుంచి కోస్తా తీరం వెంబడి గంటకు 55 -75 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీసే అవకాశం ఉందన్నారు.

కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు
కలెక్టరేట్, బొమ్మూరు.. 8977935609,
ఆర్‌డిఒ కార్యాలయం, రాజమండ్రి .. 0883-2442344,
ఆర్‌డిఒ కార్యాలయం కొవ్వూరు 08813231488



తుపాను నేపథ్యంలో ఎండబెట్టిన వరిపనలను ఒబ్బిడి చేస్తున్న కూలీలు

జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్‌లో 1.75 లక్షల ఎకారల్లో వరిసాగు చేపట్టారు. దిగుబడి ఎకరాకు 40 బస్తాల వరకూ వస్తుందని అంచనాలు వేశారు. ప్రస్తుతం పంట కోత దశలో ఉంది. కొన్ని చోట్ల ఇప్పటికే కోతలు పూర్తి చేశారు. మరో 50శాతం పంట ఇంకా పొలాల్లోనే ఉంది. ఇప్పటికే అల్పపీడనాలు, ఉపరితల ఆవర్తనాల కారణంగా వారం రోజుల పాటు కురిసిన వర్షాలకు కోతలను నిలిపేశారు. కాస్త అనుకూలంగా ఉందనుకున్న సమయంలో మళ్లీ తుపాను హెచ్చరికలతో వారు ఆందోళన చెందుతున్నారు. కొంత మంది యంత్రాలతో హడావుడిగా కోతలను పూర్తి చేస్తున్నారు. కోతలు పూర్తి చేసినప్పటికీ కొనుగోళ్లు మందకొడిగా ఉండటం వారిని మరింత ఆందోళనకు గురిచేస్తుంది. ఇప్పటికే వాతావరణం చాలా వరకూ మారిపోయింది. ధాన్యం ఎండే పరిస్థితి కూడా ఎక్కడా లేదు. మరోవైపు తేమ నిబంధన కారణంగా ధాన్యాన్ని కొనుగోళ్ల కేంద్రాల్లో కొనుగోలు చేయట్లేదు. ఈ పరిస్థితుల్లో అన్నదాతలు మనస్తాపానికి గురవుతున్నారు. పరిస్థిలును దళారులు వారికి అనుకూలంగా మార్చుకుంటున్నారు. అయినకాడికి రైతుల నుంచి ధాన్యాన్ని తరలించుకుపోతున్నారు. వాతావరణం సరిగా లేకపోవడంతో అయికాడికి అన్నదాతలు కూడా అమ్ముకునే పరిస్థితి దాపురించింది.

వర్షాల సమయంలో ధాన్యానాన్ని దాచుకునే పరిస్థితి కూడా లేకపోవడంతో కొంత మంది రైతులు రోడ్లపైనే ధాన్యాం రాసులు వేశారు. వాటిపై బరకాలను సైతం ప్రభుత్వ సరఫరా చేయట్లేదనివారు వాపోతున్నారు. వర్షాలు వస్తే ఈ ధాన్యం అంతా తడిచిపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం స్పందించి తేమ నిబంధనలను సడలించాలని, ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పలువురు కోరుతున్నారు.

తుపాను నేపత్యంలో మరోపక్క అధికారులు కూడా అప్రమత్తం అవుతున్నారు. ఖరీఫ్ పంట కోతల సమయం దష్ట్యా రైతులు వ్యవసాయపనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా, డివిజన్ , మండల స్థాయి యంత్రాంగం అప్రమత్తం గా ఉండాలని, వారి వారి ప్రధాన కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.



ఆశాల సమ్మె విరమణ

అధికారులతో చర్చలు సఫలం

ప్రజాశక్తి -దేవరపల్లి

శీలబోయిన రమాదేవి కుటుంబానికి న్యాయం చేయాలంలో 11 రోజులుగా ఆశావర్కర్లు చేస్తున్న సమ్మె విజయవంతమైంది. అధికారులతో నిర్వహించిన చర్చలు సఫలం కావడంతో వారు సమ్మెను విరమించారు. ఈ సమ్మె శిబిరాన్ని ఎంఎల్‌ఎ షేక్ సాబ్జీ సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం దేవరపల్లి ప్రాథమిక ఆసుపత్రికి వచ్చిన డిప్యూటీ డిఎంహెచ్‌ఒతో చర్చలు జరిపారు. సమస్య పరిష్కరించకపోతే ప్రత్యక్ష ఆందోళనలో భాగస్వాములు అవుతావని అధికారులను హెచ్చరించారు. టిడిపి గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి మద్దిపాటి వెంకటరాజు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. రమాదేవి తల్లి క్యాన్సర్ తో బాధపడుతుందని మానవతా దక్పథంతో అధికారులు స్పందించాలన్నారు. టిడిపి తరపున రమాదేవి తల్లి అనారోగ్య ఖర్చులు నిమిత్తం రూ.25వేలు అందిస్తామన్నారు. అధికారులు సమస్యను పరిష్కరించకుంటే టిడిపి తరుపున కార్యాలయాన్ని దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

అనంతరం స్థానిక పిహెచ్‌సికి విచ్చేసిన జిల్లా అధికారులతో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకత్వం చర్చలు జరిపింది. అధికారులు స్పష్టమైన లిఖితపూర్వ హామీని ఇచ్చారు. కృష్ణపాలెం ఆశా వర్కర్ పోస్టును అర్హులైన రమాదేవి కుటుంబ సభ్యులకు ఇస్తామని తెలిపారు. హామీలను నెరవేర్చకపోతే మరోసారి ఆందోళనకు సిద్ధమవుతావని యూనియన్ నాయకులు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎపి ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.పోచమ్మ, జిల్లా అధ్యక్షులు కొండేటి అన్నామణి, సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్, సిఐటియు నాయకులు కె.రత్నాజీ, రైతు సంఘం నాయకులు సత్యనారాయణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు మల్లెపూడి వెంకటలక్ష్మి, టి.ఇందిరా, కె.ప్రసన్న ఆశాల సమ్మెకు మద్దతు తెలపారు. ఈ చర్చల్లో డిప్యూటీ డిఎంహెచ్ఒ సంధ్య, డిసిఎం అభిషేక్, అర్జున్, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రత్యేక క్యాంపులను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఓటరు నమోదు కోసం డిసెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించే స్పెషల్ క్యాంపస్ డేస్‌ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కె.దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగిన బిఎల్‌ఒలు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, ఎఇఆర్‌ఒలతో నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదయ్యేలా చూడాలన్నారు. ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంల వరకూ పోలింగ్ బూత్‌లోనే ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ రెండు రోజులు కియోస్కులు తెరవబడవని అవసరమైన వారు పోలింగ్ బూత్ వద్దకు వెళ్లాలని తెలియచేసారు. ఎఇఆర్‌ఒలు, సూపర్‌వైజర్లు తమ పరిధిలోని బిఎల్‌ఒలు వారివారి పోలింగ్ బూత్‌లో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి, డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, హెల్త్ అధికారి డాక్టర్ వి.వినూత్న, తహశీల్దార్ సుస్వాగతం, సహాయ ఓటరు నమోదు అధికారులు పాల్గొన్నారు.

జనవరిలో 2వ దశ జగనన్న ఆరోగ్య సురక్ష

కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత వెల్లడి

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం రూరల్

జనవరిలో 2వ దశ జగనన్న ఆరోగ్య సురక్షణ కార్యక్రమం ఉంటుంది, ఆరోగ్యశ్రీ పథకంపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించేందుకు, రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య సేవలు అందించే ప్రక్రియను ప్రారంభించామని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఆరోగ్యశ్రీ కరపత్రాలను ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆరోగ్యశ్రీ పథకం పట్ల పూర్తి అవగాహన కల్పించడం కోసం డిసెంబర్ 1 నుంచి ఎఎన్‌ఎంలు ఇంటింటా సందర్శిస్తారన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జెఎఎస్ కార్యక్రమం నిర్వహించి, ప్రత్యేక వైద్య శిబిరాలను ద్వారా వైద్య సేవలు అందించామన్నారు. మరోసారి రెండో దశ జెఎఎస్ సర్వే చేపట్టి ఆరోగ్య శ్రీపై విస్తత అవగాహన కార్యక్రమం చేపడుతున్నారన్నారు. వైద్య సిబ్బందికి సమగ్ర సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, ఎఎన్ఎం ప్రతి ఇంటినీ సందర్శిస్తారన్నారు. ఆరోగ్యశ్రీ సేవలపై సవి వరంగా రూపొందించిన బ్రోచర్‌ను ప్రతి ఇంట్లో అందిస్తారన్నారు. ఏదైనా ఆరోగ్య సమస్య, ప్రమాదం సంభవిస్తే ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా, సులువుగా వైద్య సేవలు ఎలా పొందాలో వివరిస్తారని పేర్కొన్నారు. వైద్యం ఖర్చు రూ.వెయ్యి దాటే ప్రతి వైద్య సేవని ఆరోగ్యశ్రీ పథకం పరిధిలోకి తెచ్చారన్నారు. 3,257 వైద్య సేవలకు ఆరోగ్య భరోసా ఇస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ ప్రజలకు మరింత సులువుగా పథకం సేవలు అందిం చడానికి వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ యాప్‌ను రూపొందించారని కలెక్టర్ తెలిపారు. ఈ యాప్ ప్రయోజనాలను ప్రజలకు తెలియజేసి ఇన్‌స్టాల్ చేయించి, ఎలా వినియోగించాలో సిబ్బంది వివరిస్తారన్నారు. అలాగే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు సంబంధించిన సమగ్ర సమాచారం ఇందులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ కో-ఆర్డినేటర్ డా పి.ప్రియాంక వైఎస్సార్ ఆరోగ్యశ్రీ యాప్‌పై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెసి ఎన్.తేజ్‌భరత్, డిఆర్‌ఒ జి.నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



అనుమతుల్లేకుండా గ్రావెల్ రవాణా

ప్రజాశక్తి - సీతానగరం

కొన్ని నెలల నుంచి సీతానగరం మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా గ్రావెల్‌ను అక్రమంగా రవాణా చేస్తున్నారు. పట్టపగలే ఇదంతా జరుగుతున్నా సంబంధిత అధికార యంత్రాంగం పట్టనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తోంది. కొంత మంది ప్రజాప్రతినిధుల అండదండలతో ఇదంతా సాగుతున్నట్టు సమాచారం. అందుకే అధికారులు కూడా మిన్నకుంటున్నారనే వార్తలు వినబడుతున్నాయి. ప్రజాప్రతినిధి బంధువునంటూ ఒక రెవెన్యూ అధికారి గ్రావెల్ రవాణాలో ఉన్నతాధికారుల వద్ద చక్రం తిప్పుతున్నట్టు సమాచారం. శుక్రవారం నాగంపల్లి నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న రెండు ఇసుక లారీలను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. పట్టుకున్నట్టే పట్టుకుని వదిలేయడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తునాఏనయి. అక్రమ గ్రావెల్ రవాణాపై తహశీల్దార్ కృష్ణారావును వివరణ కోరగా ఇప్పటి వరకు అనుమతి పత్రాలు అడిగినా సంబంధిత క్వారీ యాజమాన్యం అందించలేదని తెలిపారు. దర్యాప్తు చేసి కేసులు నమోదు చేసేందుకు ఆదేశించామన్నారు.

యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టిన జగన్

- పాదయాత్రలో నారా లోకేశ్

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, కాకినాడ

జగన్ యువత భవిష్యత్తుపై దెబ్బ కొట్టాడనిటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తాళ్లరేవు మండలం చొల్లంగిపేట క్యాంప్ సైట్ నుంచి శుక్రవారం ప్రారంభమైన యువగళం పాదయాత్ర కాకినాడ రూరల్, సిటీ నియోజకవర్గాల్లో శుక్రవారం సాగింది. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ యువత ఎప్పుడూ పేదరికంలో ఉండాలని జగన్ కోరుకుంటున్నాడని, జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదని, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదని, ఏటా ఇస్తామన్న 6,500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదని, గ్రూప్-2 డిఎస్‌సి లేదని, ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బిసి స్టడీ సర్కిల్స్ మూసేశాడని, జిఒ 77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వారికీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడని విమర్శించారు. కాకినాడ బాలయోగి విగ్రహం వద్ద మత్స్యకారులు లోకేష్‌ను కలిసి ఇచ్చారు. వారితో మాట్లాడుతూ ఇక్కడ అత్యధిక జనాభా కలిగిన మత్స్యకారుల సంక్షేమాన్ని జగన్ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎటువంటి నిధులు కేటాయించకుండా దగా చేసిందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రవాణా అధికారులు గ్రీన్ ట్యాక్స్, రోడ్ ట్యాక్స్, ఇన్సూరెన్స్ రూపాల్లో వాహనాలను దోచేస్తున్నారని తనను కలవడానికి వచ్చిన లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులతో అన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక వైసిపి ప్రభుత్వంలో పెంచిన పన్నులను సమీక్షించి లారీ ఓనర్లకు ఉపశమనం కలిగిస్తామన్నారు. గతంలో రూ.3వేలు ఉండే ట్యాక్స్ ను రూ.3,600కు పెంచి, గ్రీన్ ట్యాక్స్ రూ.6 వేలకు పెంచారని విమర్శించారు. రోడ్లన్నీ గుంతలమయంగా మారినా నాలుగున్నరేళ్లుగా తట్టెడు మట్టికూడా పోయడం లేదన్నారు. కామాక్షిదేవి గుడివద్ద అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేష్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. సాయంతం కాకినాడ రూరల్ సర్పవరం జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభలో లోకేష్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను ఏకరువు పెట్టారు. వైసీపీ నేతలు చేస్తున్న దోపిడీలను ఎండగట్టారు. అక్రమాలపై విమర్శలు గుప్పించారు. కాకినాడ సిటీ, రూరల్ ఎంఎల్‌ఎలపై తీవ్ర విమర్శలు చేశారు. రూరల్ నియోజకవర్గాన్ని అభివద్ధి చేస్తారని కన్నబాబుని ప్రజలు గెలిపించగా అభివద్ధి శూన్యమన్నారు అవినీతిలో జగన్‌ను మించిపోయేసరికి కన్నబాబు మంత్రి పదవి పోయిందన్నారు. కాంట్రాక్టులన్నీ కన్న తండ్రి, తమ్ముడే చేస్తున్నారన్నారు. ఏ పని జరగాలన్నా తండ్రికో, తమ్ముడుకో కప్పం కట్టాల్సిందేనని ఆరోపించారు. సెంటు స్థలాల పేరుతో భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. ఎంఎల్‌ఎ తమ్ముడు వేధింపులు తట్టుకోలేక ఈ మధ్యే డాక్టర్ కిరణ్ ఆత్మహత్య చేసుకున్నాడని గుర్తు చేశారు. కాకినాడ సిటీలో అభివద్ధి లేదని, ఎంఎల్‌ఎ చంద్రశేఖర్ రెడ్డి కుటుంబం మాత్రం బాగా అభివృద్ధి చెందిందన్నారు. సిటీని డ్రగ్స్, అవినీతి, భూకబ్జాలు, సెటిల్మెంట్స్, మద్యం అక్రమ రవాణా, పేకాట క్లబ్స్‌కు అడ్డాగా మార్చేశాడని ధ్వజమెత్తారు. స్మార్ట్ సిటీ నిధులు కాజేశాడన్నారు. పెన్షనర్స్ పారడైజ్‌ను గంజాయి పారడైజ్‌గా మార్చారన్నారు. ఇళ్ల స్థలాల పేరుతో మడ అడవులు ధ్వంసం చేశాడన్నారు.



సర్పవరం సభలో మాట్లాడుతున్న లోకేష్



వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నాయకులు

సమస్యలపై డిఇఒకు యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం


మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారాన్ని కోరుతూ యుటిఎఫ్ నాయకులు డిఇఒ అబ్రహాంకు శుక్రవారం వినతిపత్రం అందించారు. బదిలీలు, ప్రమోషన్లు తక్షణం నిర్వహించాలని, మున్సిపల్ ఉన్నత పాఠశాలల్లో అన్ని పోస్టులు అప్‌గ్రేడ్ చేయాలని, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, కొత్త డిడిఒల ద్వారా దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించాలని, బోధనేతర సిబ్బందిని నియమించాలని, అద్దె, కరెంట్ బిల్లులు చెల్లించాలని, అన్ని రకాల బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్, ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్, జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు, కె.రమేష్‌బాబు, నగర శాఖ ప్రధాన కార్యదర్శి జెవివి.సుబ్బారావు, ప్రకాశరావు, కె.భూపతిరెడ్డి, కె.నాగభూషణం పాల్గొన్నారు.

శానిటేషన్ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - గోపాలపురం

గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు పడకుండా శానిటేషన్ సమస్యను సత్వరమే పరిష్కరించాలని డిఎల్‌పిఒ వై.అమ్మాజీ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం గోపాలపురం పంచాయతీ కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో ఇఒపిఆర్‌డి బిఎస్ఎస్.శ్రీనివాస్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అమ్మాజీ మాట్లాడారు. నవంబర్ నుంచి 2023-,24 ఆర్థిక సంవత్సరంలో వసూలు చేయాల్సి పన్నులపై సమీక్షించారు. మార్చి నెలాఖరుకు నూరుశాతం వసూలు చేయాలన్నారు. పన్నులు వసూలు చేసి పంచాయతీల ఆదాయం పెంచాలని సూచించారు. వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య సిబ్బంది కొరతపై ఆమె స్పందించారు. శానిటేషన్ నిర్వహణపై పంచాయతీ కార్యదర్శి రాఘవరెడ్డిని వివరణ కోరారు. వారానికి ఒకసారి ఎన్ఎంఆర్ సిబ్బంది 15 మందిని ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


కార్టూ'నిజం'



హెచ్‌ఐవి బాధితులకు అండగా నిలవాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

హెచ్ఐవి, ఎయిడ్ బాధితులకు అందరకూ అండగా నిలవాలని అధికారులు, ప్రజాప్రతినిధులు పిలుపునిచ్చారు. ఎయిడ్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా వ్యాప్తంగా అవగాహనా ర్యాలీలు, సమావేశాలను నిర్వహించారు. **రాజమహేంద్రవరం** కంబాల చెరువు పార్క్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, ఎస్‌పి జగదీష్, మున్సిపల్ కమిషనర్ కె.దినేష్‌కుమార్, డిఎల్ఎస్‌సి కార్యదర్శి కె.ప్రత్యూషకుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. హెచ్ఐవి ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్ష తగదన్నారు. వారికి పూర్తిస్థాయి జీవితాన్ని అందించేలా కృషి చేయాలన్నారు. ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించడం చాలా అవసరమన్నారు. హెచ్ఐవి నిర్ధారణకు ప్రభుత్వం ఎఆర్‌టి సెంటర్లను ఏర్పాటు చేసిందన్నారు. అనుమానం ఉన్న వ్యక్తులు వైద్య పరీక్షలు చేయించుకుని ఇతరులకు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్‌పి పి.జగదీష్ మాట్లాడుతూ ఎయిడ్స్ బాదిత పిల్లల పట్ల అందరూ బాధ్యతగా మెలటాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి కె.ప్రత్యూష కుమారి మాట్లాడుతూ హెచ్ఐవి, ఎయిడ్స్ బాధితులకు మంచి వైద్య పరీక్షలు, రక్షణను అందించాలన్నారు. అనంతరం హెచ్ఐవి బాధితులతో అల్పాహార విందును తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్‌కుమార్,, జిల్లా ఎయిడ్స్, టిబి నియంత్రణ అధికారి డాక్టర్ ఎన్.వసుంధర, డ్వామా పీడీ పి.జగదాంబ, మహిళా ప్రత్యేక జైల్ సూపరింటెండెంట్ సిహెచ్. వసంతకుమారి పాల్గొన్నారు. **ఆర్ట్స్ కళాశాలలో** ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించామని వైస్ ప్రిన్సిపల్ టి.సోని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీని ఆర్‌జెడి డాక్టర్ సి.కృష్ణ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు, క్యాడెట్లు, రెడ్ రిబ్బన్ వాలంటీర్లు ,విద్యార్థులు పాల్గొన్నారు. **విజేస్** ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో దివాన్ చెరువులో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ డి.నరేంద్ర, కరస్పాండెంట్ ఎన్‌వివి.జగన్మోహన్‌రెడి, కళాశాల చైర్‌పర్సన్ ఎస్.శకుంతల మాట్లాడుతూ తగిన జాగ్రత్తల ద్వారా వ్యాధి బారిన పడకుండా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం పిఒ పివి.కిషోర్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **చాగల్లు** బ్రాహ్మణగూడెం పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ కె.నిశిత ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిఆర్ఎల్.దేవి, ఎ.రామచంద్రరావు, ఎం.రాజశేఖర్, పి.రేవతి, ఆషా, హెచ్ఎం ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **నల్లజర్ల** ప్రభుత్వాసుపత్రి ఆవరణలో వైద్యాధికారులు డాక్టర్ తెల్లం గంగాధరరావు, డాక్టర్ మహ్మద్ సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎకెఆర్‌జి విద్యాసంస్థల అధినేత చావా గోకుల్ సహకారంతో ఏర్పాటు చేసిన పోషకాహారం కిట్లను 50 మంది ఎయిడ్స్ బాధితులకు విద్యాసంస్థల డైరక్టర్ వడ్లమూడి రామారావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ పి.రఘువీర్‌వర్మ పంపిణీ చేశారు. చైల్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా రిసోర్స్ పర్సన్ జి.రాజశేఖర్, ఎంఎన్‌డి.ప్రసన్న ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య ఉద్యోగులు, చైల్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు కె.సుజాత, బివి.లక్ష్మి, ప్రశాంతి, పావని పాల్గొన్నారు. **కడియంలో** కమ్యూనిటీ పారామెడిక్స్, ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, సిహెచ్‌సి ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ హెచ్ఐవిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు, జిల్లా అధ్యక్షులు బళ్లా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పి.దేవానందం, డాక్టర్ మాధురి, డాక్టర్ మోహనవంశీ, డాక్టర్ శిరీష, డాక్టర్ సందీప్, హెచ్ఎం టి.సత్యనారాయణ, పిఎంపి రాజమండ్రి శాఖ అధ్యక్షులు రెహ్మాన్‌ఖాన్ పాల్గొన్నారు. **గోపాలపురంలో** హుకుంపేట పిహెచ్‌సి డాక్టర్ జె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ రూతమ్మ, శ్యాంబాబు, కృష్ణవేణి, జానపాటి సుధీర్, త్రిమూర్తులు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** పిహెచ్‌సి వైద్యాధికారి ఆర్ఎస్ఎస్‌వి.ప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ కెడివిఎల్.కుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు జిన్నూరి శ్రీనివాసరావు, నాగమణి, సిబ్బంది పాల్గొన్నారు. **గోకవరం** సచివాలయంలో ఎయిడ్స్ దినం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. గోకవరం, కొత్తపల్లి పిహెచ్‌సి ఎంపిహెచ్ఇఒలు మూర్తి, శంకర్ ముఖ్యఅతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పిలు రమ్య, అనూష, హెల్త్ అసిస్టెంట్లు పవన్, రమణ, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. **దేవరపల్లి** బిహెచ్ఎస్ఆర్ అండ్ విఎల్ఎం డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులు అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.రాము, ఎస్.వెంకటేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



అల్పాహార విందులో పాల్గొన్న కలెక్టర్ మాధవీలత తదితరులు

నన్నయలో ఎన్ఐఆర్ఎఫ్ వర్క్‌షాపు

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, నాణ్యత హామీ విభాగం,ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి సంయుక్త నిర్వహణలో నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్-2024 పేరిట ఒకరోజు వర్క్ షాపు విశ్వవిద్యాలయ సెమినార్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విసి కె.పద్మరాజు, విశిష్ట అతిథిగా ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్, నాణ్యత హామీ విభాగం డైరెక్టర్ ఆచార్య కె. రామ్మోహనరావు, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్ ప్రత్యేక నాణ్యత హామీ విభాగం ఎకడమిక్ ఆఫీసర్ జి.శ్రీరంగం మాథ్యూ రిసోర్స్ పర్సన్‌గా లయోలా కాలేజ్ చెన్నై డా.ఆర్. రవీంద్రన్ పాల్గొన్నారు. అకడమిక్ ఆఫీసర్ మాథ్యూ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యంపై దృష్టి పెట్టిందన్నారు. రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలోని కళాశాలల ఐక్యూ, ఎసి డైరెక్టర్లతో ఇటువంటి కార్యశాలలను నిర్వహిస్తున్నామని ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్‌లో అవగాహన కలిగిస్తున్నామన్నారు. కె.రామ్మోహనరావు మాట్లాడుతూ ఈ ర్యాంకింగ్ విధానం 2016 ప్రారంభమైందని ఇందులో 11 విభాగాల ద్వారా రిజిస్ట్రేషన్స్ ఉంటాయన్నారు. ఇప్పుడు ఈ ర్యాంకింగ్‌లో పాల్గొనే వారి సంఖ్య పెరిగిందన్నారు. ప్రతి విద్యా సంస్థ న్యాక్ గుర్తింపుతో పాటు ర్యాంకింగ్‌పైనా దృష్టి పెట్టాలన్నారు. విద్యాసంస్థల్లో పరిశోధనా పత్రాల తయారీపైనా దృష్టి సారించాలన్నారు. పరిశోధక అధ్యాపకులకు ఆర్థిక సహకారాన్ని మేనేజ్‌మెంట్ లేదా అడ్మినిస్ట్రేషన్ అందిస్తే మెరుగైన పరిశోధనలు వస్తాయన్నారు. ఈ ర్యాంకింగ్ విద్యాసంస్థల మధ్య పోటీని పెంపొందిస్తుందన్నారు. విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా విద్యాసంస్థలు తయారవుతాయని చెప్పారు. విసి పద్మరాజు మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం కలిగిన నాలుగు నగరాల్లో రాజమహేంద్రవరం ఒకటని, వేయి సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన రాజమహేంద్రవరం నగరంలో 11వ శతాబ్దానికి చెందిన ఆదికవి నన్నయ పేరిట విశ్వవిద్యాలయం వెలిసి ఉభయగోదావరి జిల్లాల విద్యాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, రిసోర్స్ పర్సన్ రవీంద్రన్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్ విధివిధానాల గురించి అవగాహన కలిగించారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల పీజీ డిగ్రీ ఫార్మసీ ఇంజినీరింగ్‌కి చెందిన వివిధ కళాశాలల నుండి 163 మంది ఐక్యూఎసి కో-ఆర్డినేటర్స్, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యశాలకు విశ్వవిద్యాలయ ఐక్యూఎసి డైరెక్టర్ డాక్టర్ వి.పెర్సిస్ సమన్వయకర్తగా వ్యవహరించారు.



జ్ఞాపికను అందిస్తున్న విసి పద్మరాజు

శివారు భూములకు సాగునీరు అందేలా చూడాలి

ప్రజాశక్తి - సీతానగరం

శివారు ఆయకట్టుకు సాగునీరు అందేలా చూడాలని పలువురు సభ్యులు మండల సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ రమేష్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత రాబడి, ఖర్చులను అధికారులు వివరించారు. రాబడి రూ.73.20లక్షలు, ఖర్చులు రూ.72.87 లక్షలుగా చూపారు. ఈ సందర్భంగా చినకొండేపూడిలో ఆంజనేయ స్వామి గుడి వద్ద పైపు పగిలి 300 ఎకరాలకు నీరు అందట్లేదన్నారు. దాదాపు రెండు కిలోమీటర్లు పూడిక తీయాల్సి ఉందన్నారు. ఎండి కాలువ శివారు ఆయకట్టుకూ నీరందించాలని చినకుండేపూడి ఎంపిటిసి సమావేశం దృష్టికి తీసుకెళ్లారు. ఎంపిటిసి మాకిరెడ్డి దేవి మాట్లాడుతూ గ్రామాల్లో యువత వ్యసనాల బారిన పడి పాడవుతున్నారని, నాటుసారా విక్రయాలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం చినకొండేపూడి బొబ్బిల్లంక గ్రామాల పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులకు క్రీడా పరికరాలు అందించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ పి.కృష్ణారావు, జడ్‌పిటిసి సభ్యులు చళ్లమల్ల వెంకటలక్ష్మి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకుంటున్నారని సింగవరం సర్పంచ్ సంగన చినపోసియ్య నోటికి నల్లని గుడ్డ కట్టుకుని నిరసన తెలిపారు. సమస్యలను అధికారులకు విన్నవించినా పట్టించుకోవట్లేదన్నారు. సర్పంచ్ ఉండగా వైసిపి నాయకులు పెత్తం ఎక్కువైందని వాపోయారు.



కిట్లను అందిస్తున్న ఎంపిపి తదితరులు

పథకాలకు అర్హతే ప్రామాణికం : మంత్రి వనిత

ప్రజాశక్తి - చాగల్లు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని హోం మంత్రి తానేటి వనిత అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంలో మల్లవరంలో ఆమె పర్యటించారు. తొలుత మెయిన్ రోడ్డులో డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా పర్యటించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, అమలుపై ఆరా తీస్తూ ప్రజా సమస్యలను వింటూ ముందుకుసాగారు. ఈ సందర్భంగా మంత్రి వనిత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు బాటలు పడ్డాయన్నారు. ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సంక్షేమాభివృద్ధి ద్వారా రాష్ట్రంలో పేదరికం 12 శాతం నుంచి ఆరు శాతానికి తగ్గిందన్నారు. చెప్పినవే కాకుండా చెప్పని హామీలను కూడా చేసి చూపిస్తున్న ఘనత జగన్‌కే దక్కిందన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించాలని సచివాలయ సిబ్బంది, అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి వైస్ చైర్మన్ పోసిన శ్రీలేఖ, వైసిపి నాయకులు ఎల్.ప్రకాశరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

కాలువలో జారి పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల గ్రామ శివారు పోలవరం కుడి కాలువ లో జారి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు నల్లజర్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అనంతపల్లి గ్రామానికి చెందిన కెల్లా రాజేష్ (26) పది రోజులుగా ఇంటికి వెళ్లకుండా బయట తిరుగుతున్నాడు. శుక్రవారం నల్లజర్ల సమీపంలోని పోలవరం కుడి కాలువలో శవమై తేలాడు. స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని సిఐ నున్న రాజు తెలిపారు.

నల్లజర్లలో 'రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి'

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్లలో శుక్రవారం రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైసిపి నాయకులు ఇంటింటా తిరిగి ప్రజలకు ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాల పథకాలను, ఇతర అభివృద్ధి పనులను వివరించారు. రానున్న కాలంలో వైసిపి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు మద్దిపాటి ప్రసాద్, నల్లజర్ల సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కారుమంచి రమేష్, వైసిపి మండల అధ్యక్షులు గగ్గర శ్రీనివాస్, జడ్‌పిటిసి మాజీ సభ్యులు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా వన సమారాధనలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని పలు గ్రామాల్లో కార్తీక వన సమారాధనలు జోరందుకున్నాయి. మామిడి తోటలు, కోకో తోటలు, ఖాళీ ప్రదేశాలు, ఉసిరి చెట్లు ఉన్న ప్రాంతాలు పర్యాటకులతో నిండిపోయాయి. శుక్రవారం ఉండ్రాజవరంలో వాసవి ఆర్యవైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమారాధనలో సుమారు 800 మంది పాల్గొన్నారని సంఘం సభ్యులు కొర్లేపర సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా వివిధ ఆటలపోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పచ్చిపులుసు బాబ్జి, ఇమ్మడి గంగాధర్, కొండబాబు తదితరులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

చందన నిత్యాన్నదానానికి ఏడాది పూర్తి

ప్రజాశక్తి- కడియం

వైసిపి రాజమహేంద్రవరం రూరల్ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో, చందన చేయూత ట్రస్ట్ ద్వారా గతేడాది డిసెంబర్ 1న ప్రారంభించిన నిత్యాన్నదానానికి శుక్రవారంతో ఏడాది పూర్తయ్యింది.ఇ రూరల్ నియోజక వర్గంలో వివిధ ప్రాంతాలలో అన్నదాన కార్యక్రమం చేస్తూ, ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజలకి భోజనం ఏర్పాటు చేసి ఆకలి తీరుస్తుంది. శుక్రవారం కడియపులంక పూలమార్కెట్ ఆంజనేయస్వామి గుడి వద్ద 150 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ చైర్మన్ ఈలి గోపాలం, ఊటుకూరి శైలజ, బోడపాటి సత్తిబాబు, ఆరేటి వెంకట్రావు, బంగారయ్య, చీకట్ల మాచరయ్య, సలారిప్రసాద్, ఆకుల ఆదిత్య, బొత్స సందీప్, ఈలికిట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అన్నింటా అవగాహన కల్పిస్తాం

ప్రజాశక్తి - గోపాలపురం

సాగుకు సంబంధించి రైతులకు అన్నింటా అవగాహన కల్పించేందుకే పొలం బడి ఉద్దేశమని జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు తెలిపారు. శుక్రవారం కొవ్వూరుపాడులో సర్పంచ్ చిలకా లక్ష్మణస్వామి ఆధ్వర్యంలో పొలంబడి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా పొలంబడిని నిర్వహిస్తున్నామ్మారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ నందకిషోర్ మాట్లాడుతూ పొలంబడిలో ముఖ్యంగా నాలుగు ప్రాథమిక సూత్రాలను అమలయ్యేలా చూడాలన్నారు. ఆరోగ్యవంతమైన నారు పెంచడం, పొలం పరిసరాల విశ్లేషణ, మిత్ర పురుగులను సంరక్షణ, వంటివాటిపై దృష్టి పెట్టాలన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు పి.చంద్ర శేఖర్ ఆరుతడి పంటలపై అవగాహన కల్పించారు. 3,4,5 తేదీల్లో గుంటూరులోని లాం ఫారంలో అగ్రి ఎక్స్‌పోను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. అధునాతన యంత్ర పరికరాల ప్రదర్శన, నూతన వంగడాలపై శాస్త్రవేత్తలతో ముఖాముఖి వంటివి ఉంటాయన్నారు. ఆసక్తి ఉన్న దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు సూర్యనారాయణ, ఎఒ బి.రాజారావు, విఎఎ డి.సురేష్, రైతులు పాల్గొన్నారు.



పొలంబడిలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి

ప్రభుత్వాసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

హైకోర్టు ఆదేశాల మేరకు కొవ్వూరు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా నిర్వహించిన సదస్సులో ముఖ్యఅతిథిగా ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ జెటిఎస్.దేవి పాల్గొన్నారు. ఆసుపత్రి పరిసరాలను ఆమె పరిశీలించారు అనంతరం రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయికరణ్, న్యాయవాదులు ఎం.శ్రీవల్లి, పి.హరీష్ పాల్గొన్నారు.

సిఎం జగన్‌తోనే రాష్ట్ర ప్రగతి

ప్రజాశక్తి-గోకవరం

సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుందని ఎంఎల్ఎ జ్యోతుల చంటిబాబు అన్నారు. శుక్రవారం గుమ్మళ్ల దొడ్డిలో 100 మందికి భూ శాశ్వత హక్కు పత్రాలను ఎఆయన అందించారు. వైసిపి జెండాను ఆవిష్కరించారు. గుమ్మళ్ల దొడ్డి సచివాలయంలో సంక్షేమ పథకాల ప్రగతిని తెలిపే డిజిటల్ డిసిప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఆయన మట్లాడుతూ మిగిలిన పేదలకూ త్వరలోనే ఇళ్లపట్టాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు, సచివాలయల కన్వీనర్ దాసరి రమేష్, వైసిపి నాయకులు సుంకర వీరబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, కాకినాడ వైకాపా ఉపాధ్యక్షులు కర్రి శివరామకృష్ణ, వైస్ ఎంపిపి మడికి మైనర్‌బాబు, వైసిపి టౌన్ కన్వీనర్ చింతల అనిల్ కుమార్, సర్పంచ్ రామలక్ష్మి, మురళి, తోలేటి రామ్ ప్రసాద్, బదిరెడ్డి అప్పన్న దొర, బదిరెడ్డి నాగవెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

3న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

ప్రజాశక్తి - దేవరపల్లి

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈ నెల 3న 67, 68 పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తహశీల్దారణ ఎం.రామకృష్ణ తెలిపారు. శుక్రవారం మండల రెవెన్యూ కార్యాలయంలో బిఎల్ఒలతో సమావేశం నిర్వహించారు. ఆయా కేంద్రాల వద్ద ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కొత్తగా ఓటు నమోదు, తొలగింపు, సవరణ, ఆధార్ కార్డు అనుసంధానం కోసం దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయించుకోవాలని సూచించారు.

నేరాలు ఘోరాలు

బైక్‌ను ఢీ కొన్న ఆటో

ప్రజాశక్తి - అంబాజీపేట

ప్రధాన రహదారిలో శుక్రవారం బైకుపై వెళుతున్న వ్యక్తిని ఆటో ఢీకొంది. ఈ సంఘటనలో వ్యక్తికి గాయాలయ్యాయి. పుల్లేటికుర్రు వాటర్ ప్లాంట్‌కు చెందిన ఆటో అంబాజీపేట నుంచి పుల్లేటికుర్రు వైపు వెళుతోంది. ప్రధాన మలుపు పుల్లేటికుర్రుకు తాపీ పని ముగించుకున్న కుసుమ చంద్రరావు తిరిగి కె.పెదపూడి ఇంటికి వెళుతుండగా ఎదురుగా ఆటో అతనిని ఢీ కొంది. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కి సమాచారం అందించి చికిత్స కోసం అమలాపురం ప్రైవేట ఆస్పత్రికి తరలించారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక జగ్గయ్య చెరువు సాయిబాబా గుడి సమీపంలో నివాసం ఉంటున్న ఎస్.లక్ష్మణరావు అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు శుక్రవారం గుర్తించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పోలీసులు లక్ష్మణరావు నివాసానికి వెళ్లి పరిశీలించగా తీవ్ర రక్తస్రావంతో లక్ష్మణరావు మృతి చెందినట్లు గుర్తించారు. లక్ష్మణరావు గత నాలుగు రోజుల క్రితమే మరణించి ఉంటాడని అనుమానిస్తున్నారు. లక్ష్మణరావు కాకినాడలోని ఒక పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్నాడు. భార్య అశ్వినితో వివాదం కారణంగా వేరువేరుగా ఉంటున్నారు. లక్ష్మణరావుకి అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. పిఠాపురం సిఐ శ్రీనివాస్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

బావిలోకి దూకి వివాహిత ఆత్మహత్యా ప్రయత్నం చేసిన సంఘటన కొత్తపల్లి మండలం కుతుకుడుమిల్లిలో శుక్రవారం చోటు చేసుకుంది. కొత్తపల్లి ఎస్ఐ స్వామి నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. కుతుకుడుమిల్లిలో వెంకటలక్ష్మి భర్త కొండా బాబుతో కలిసి నివాసం ఉంటోంది. ఉంటున్నారు. శుక్రవారం మధ్యాహ్నం వెంకటలక్ష్మి బావిలోకి దూకిన విషయం తెలియడంతో ఎస్ఐ స్వామి నాయుడు సంఘటన స్థలానికి సిబ్బందితో చేరుకుని నిచ్చెన సాయంతో ఆమెను బయటకు తీసి కాపాడారు. భార్యాభర్తలకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

బైకు ఢీకొని ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండల కేంద్రమైన జగ్గంపేటలో రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన ప్రకారం శుక్రవారం ఉదయం నీలాద్రిరావు పేట నుంచి సైకిల్‌పై జగ్గంపేట వస్తుండగా మార్గం మధ్యలో స్థానిక అండర్ పాస్ బ్రిడ్జి వద్ద బైకు ఢీకొని ఆ దారిలో వెళ్తున్న మహిళలపై పడ్డాడు. ఆ మహిళ తలకు రక్తపు గాయాలు కాగా సత్యనారాయణ ఎడమ మోకాలు వద్ద రక్తపు గాయాలయ్యాయి. సత్యనారాయణను 108 అంబులెన్స్‌లో జగ్గంపేట ప్రభుత్వ ఆసుపత్రికి, గాయాలతో ఉన్న మహిళను జగ్గంపేటలోని సాయి ఆస్పత్రికి తరలించారు.

సముద్రంలో మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి-కాకినాడ

స్థానిక దుమ్ములపేటలో విషాదం నెలకొంది. ఫిషరీస్ ఎడి కరుణాకర్ రావు, సొసైటీ పెద్దలు దుర్గారామ్ తెలిపిన వివరాల ప్రకారం గత మంగళవారం గరగ వీరమణికి చెందిన ఫైబర్ బోటులో సుమారు 9 మంది వేటకు వెళ్లారు. గురువారం అంతా వేటాడి సాయంత్రం అందరూ బోట్‌లో విశ్రమించగా శుక్రవారం ఉదయం చూసేసరికి దూడ దుర్గాప్రసాద్ (27) కనిపించలేదన్నారు. రాత్రి సమయంలో కాలకృత్యాల నిమిత్తం లేచి కాలుజారి సముద్రంలో పడిపోయి ఉండవచ్చున్నారు. సెల్ ఫోనుకు సిగ్నల్ అందని సుదూర ప్రాంతంలో ఉండడంతో బోటులో ఉన్న మిగతా ఎనిమిది మంది సిగ్నల్ అందే ప్రాంతానికి వచ్చి సమాచారం ఇచ్చారన్నారు. తీరం నుంచి బోట్స్‌లో మత్స్యకారులు వెళ్లి గాలిస్తున్నారన్నారు. దుర్గా ప్రసాద్‌కు భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారన్నారు.

క్రీడా నైపుణ్యాల వెలికితీతకే 'ఆడుదాం ఆంధ్ర'

ప్రజాశక్తి - కొవ్వూరు రూరల్

క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని హోం మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఈ పోటీలు గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. దీన్ని విజయవంతం చేయాలన్నారు.

ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీల నిర్వహణకు సంబంధించి క్రీడా సామగ్రిని కొవ్వూరు ఎంపిపి నారాయుడు ఆయా గ్రామాల కార్యదర్శులకు శుక్రవారం అందజేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.సుశీల, నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ఎస్.నాగరాజు, పీడీలు ఆలీ, ఎస్.సురేష్, టి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కోమటిగుంటలో పంటకోత ప్రయోగం

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని కోమటిగుంటలో జిల్లా ప్రణాళిక అధికారి కార్యాలయపు ఉప గణాంక అధికారి సోమరాజు పర్యవేక్షణలో వరి పంట కోత ప్రయోగం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిగుంట ఎంటియు 1034 రకం విత్తనానికి సంబంధించి ప్రయోగం జరిగినట్లు తెలిపారు. ఎకరాకు 32 బస్తాలు వస్తుందని అంచనా వేశామన్నారు. జిల్లాలో 40 శాతం పంట కోత ప్రయోగాలు జరిగాయని తెలిపారు. ఎఎస్ఒ జోడాల వెంకట్ మాట్లాడుతూ మండలం లో మొత్తం 15 యూనిట లో 60 ప్రయోగాలు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 36 ప్రయోగాలు పూర్తి చేశామన్నారు. నెలాఖరు లోపు మొత్తం పూర్తిచేస్తామన్నారు. దిగుబడి ఆశా జనకంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సహాయకులు మాల్కిన్, ఇన్సూరెన్స్ ఏజెంట్ పండు పాల్గొన్నారు.



విజయ చిహ్నం చూపుతున్న విద్యార్థులు

ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో 'శ్రీ మహతి' విజయభేరి

ప్రజాశక్తి - సీతానగరం

ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలింపియాడ్‌లో శ్రీ మహతి విద్యార్థులు విజయభేరి మోగించారు. రీజనల్, జోనల్ స్థాయిలో బంగారు పతకాలు సాధించారని కాటవరం శ్రీ మహతి హైస్కూల్ కరస్పాండెంట్ ఎ.శ్రీనివాస్ తెలిపారు. న్యూఢిల్లీకి చెందిన ఇంగ్లీష్ ఒలింపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన ప్రతిభా పరీక్షలో తమ విద్యార్థులు 1వ తరగతి నుంచి 10వతరగతి వరకూ మొత్తం రీజనల్, జోనల్ స్థాయిలో 64 గోల్డ్ మెడల్స్ సాధించారన్నారు. 40 మంది లెవెల్ టుకి ఎంపికయ్యారని తెలిపారు. ఐదుగురు విద్యార్థులు గిఫ్ట్, నగదు బహుమతులు పొందారన్నారు. ఇంటర్ నేషనల్ బెస్ట్ 7వ ర్యాంకును, ఐదుగురు విద్యార్థులు సాధించారని ఐఐటి అకడమిక్ డైరెక్టర్ ఎ.రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను అభినందించారు.

పాస్‌పోర్టు పోయినది

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, ముక్కామల గ్రామం, డోర్ నెం. 7-66 కు చెందిన రొంప వెంకటలక్ష్మి, C/o. బంగారయ్య అను నా యొక్క పాస్‌పోర్టు పోయినది. ది. 21-06-2020వ తేదీన పాస్‌పోర్టు చేయించి తిరిగి పెరవలి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **X0709845.** దొరికినవారు ఈక్రింది అడ్రసుకు తెలియజేయగలరు.

రొంప వెంకటలక్ష్మి
C/o. బంగారయ్య, డోర్ నెం. 7-66
ఎస్.సి. ఏరియా, ముక్కామల,
పెరవలి మండలం, తూర్పుగోదావరి జిల్లా
సెల్: 9885845640

పాస్‌పోర్టు పడిపోయినది

పెద్దాపురం మండలం, చంద్రమాంపల్లి గ్రామానికి చెందిన నూకలమంతి విష్ణు, S/o. రాంబాబు తెలియజేయునది ఏమనగా, నేను ది. 27-11-2023న నా పాస్‌పోర్టు నెంబరు **P3850799** ను తీసుకుని జిరాక్స్ నిమిత్తం చంద్రమాంపల్లి నుండి పెద్దాపురం మెయిన్‌రోడ్డులో వెళుతుండగా పడిపోయినది. దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
నూకలమంతి విష్ణు
S/o. రాంబాబు
చంద్రమాంపల్లి, పెద్దాపురం మండలం
సెల్: 6303993529

మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.P. No. 10/2023

Between:
Gollapalli Nandeswarudu ...*Petitioner*
AND
Kesireddy Manikyam and Others ...*Respondents*

Respondents Address:
R-17: Kommari Satyanarayana, S/o. Surya Prakash, age 30 years, Cultivation, D.No. 8-86, Durgada Village, Gollaprolu Mandal, Kakinada District.
R-18: Rambothu Sambamurthy, S/o. Siva Sankar, age 35 years, Private Job, Spinning Company, Ravikampadu, Thondangi Mandal, Kakinada District.
R-19: Yandamuri Murthy, S/o. Suribabu, age 30 years, Private Job, Sivaram Company, Ravikampad, Thondangi Mandal, Kakinada District.

పై నెంబరు పిటీషన్‌లో 17 నుండి 19 వరకు రెస్పాండెంట్లకు నోటీసులు పోస్టు ద్వారా ఎన్ని పర్యాయములు పంపించినప్పటికీ ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనకుండా నిరాకరించుచున్నారు. కావున కోర్టు వారి అనుమతితో ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా, సదరు 17 నుండి 19 రెస్పాండెంట్లు **ది. 6-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని ఎడల 17 నుండి 19 రెస్పాండెంట్లు పరోక్షమున ఈ పిటీషన్ తీర్మానించబడును.

పిల్లా రాజు, అడ్వకేట్
పిఠాపురం, కాకినాడ జిల్లా
సెల్: 9866857216

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 25/2023
O.S. 106/2018

బిట్వీన్:
సురెడ్డి కొండబాబు ...*D.H.R*
అండ్
1. కాండేపల్లి నాగేశ్వర్రావు, తండ్రి: కొండయ్య, 59 సం॥లు, ఎన్.ఎన్.పట్నం, రౌతులపూడి మండలం, TUNI JCJ.
2. కాండేపల్లి లక్ష్మణ్, తండ్రి: నాగేశ్వరరావు, 34 సం॥లు, ఎన్.ఎన్.పట్నం, రౌతులపూడి మండలం, TUNI JCJ. ...*J.D.R's*

పై నెంబర్ అమలు గ్రంథములో దావా ఆస్తి వేలం నిమిత్తం డిక్రీ హోల్డర్ పిటీషన్ దాఖలు చేసినందున పై నెంబ్ పిటిషన్‌లో మీరు నోటీసు అందుకోనందున శ్రీ కోర్టు వారు పేపర్ ద్వారా నోటీసు ఆర్డర్ వేసినారు. కావున మీ అభ్యంతరములు **ది. 18-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై తెలియచేయవలెను. లేని యెడల మీకు వ్యతిరేకముగా తీర్పు చెప్పబడును.

బత్తిన లక్ష్మణదొర
అడ్వకేట్, పిఠాపురం

ప్రకటన
మహారాజశ్రీ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. No. 130/2023

బిట్వీన్:
బడిగట్ల దేవీ రోహిణి ...*Petitioner*
మరియు
బడిగట్ల సత్తిబాబు, S/o. సత్యనారాయణ, వయస్సు 32 సం॥లు, హిందు, డ్రైవర్, మాధవపురం, పిఠాపురం మండలం, కాకినాడ జిల్లా. . ..*Respondent*

పై నంబరు HMOP లో శ్రీ కోర్టు వారి యొక్క ఆర్డరు ప్రకారం ప్రతివాదికి ఎన్నిమార్లు సమన్లు జారీ చేసినను బుద్ధిపూర్వకముగా తీసుకొనుటకు నిరాకరించినారు. కావున పై కోర్టు వారు జారీ చేసిన ఆర్డరు ప్రకారం ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా, పై నంబరు HMOP లో మీ హాజరు నిమిత్తం **వాయిదా తేదీ. 5-12-2023న ఉదయం 10.30లకు** హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియజేసుకోవలెను. లేని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తదుపరి చర్యలు తీసుకోవడం జరుగును అని రూఢిగా నమ్మవలెను. కావున తెలియజేయడం అయినది.

వాయిదా తేది: 05-12-2023
పిఠాపురం **అల్లాడ గీత,** అడ్వకేట్
01-12-23 పిఠాపురం, సెల్: 9966416271

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పిఠాపురం
I.P. No. 8/2023

Between:
గంటా వెంకటరమణ -పిటీషనర్
AND
సూరిసెట్టి ప్రవీణ్‌కుమార్ & అదర్స్ -రెసాండెంట్స్

R-16: గంటా వెంకటరమణ
R-17: మెరికూరి లింగం
R-20: కటారి రామకృష్ణ
R-22: వేగి నాని
R-28: పాలపు శ్రీను, ప్రొప్రయిటర్ ఆఫ్ మణిమాల బాంగిల్స్.

పై నెంబరులో పిటీషనర్ గంటా వెంకటరమణ పిఠాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో I.P. పిటీషన్ దాఖలు చేసినందున సదరు విషయంలో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరం గాని, ఆక్షేపణ గాని ఉన్న యెడల **ది. 5-12-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి మీ అభ్యంతములు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

ఎం.యల్.సరస్వతి, అడ్వకేట్
పెద్దాపురం, సెల్:9989614488

CHANGE OF NAME

I, KARIBANDI VENKATA JAGADEESWARA RAO, S/o VENKATA NARAYANA RAO, Aged 46 Years, Resident at Door No.2-20-13, Nidadavole Town and Mandal, East Godavari District, A.P. That in the **Pass Port bears (MO157144)** My name wrongly mentioned on Passport **KARIBANDI VENKATA JAGADESWARA RAO** insted correct name was **KARIBANDI VENKATA JAGADEESWARA RAO, and My Aadhar No.4060 6505 7582.** Therefore, I request the Passport concerned authorities be pleased to consider my name corrected name **KARIBANDI VENKATA JAGADEESWARA RAO.**

ప్రకటన
మహారాజ శ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కొవ్వూరు వారి కోర్టులో
IA. No.1038/2023
O.S. No.131/2021

Between :
శ్రీమతి మచ్చా విజయలక్ష్మి -పిటిషనర్/వాది
Vs
1) శ్రీమతి అత్తిలి అన్నపూర్ణ
2) కుమారి అత్తిలి సుభాషిణి-రెస్పాండెంట్స్/ప్రతివాదులు

పై నెంబరు గ్రంథములో వాదిగారు దావా షెడ్యూల్ స్థలము కొరకై Specific Performance దావా వేసియున్నారు. అందులో భాగంగా 2వ రెస్పాండెంటు/2వ ప్రతివాదిని కోర్టు ద్వారా మరియు పోస్టు ద్వారా సమన్లు ఎన్నిసార్లు పంపించినప్పటికీ అందుకుని యుండలేదు. కాబట్టి ది.27/11/2023వ తేదీ శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం ఈ పేపరు ప్రకటన ద్వారా సమన్లు పంపించడమైనది. కాబట్టి 2వ రెస్పాండెంట్/2వ ప్రతివాది అయిన మీరు **ది.08/12/2023వ** తేదీన స్వయముగాగానీ, ప్లీడరు గారి ద్వారా గాని శ్రీకోర్టు వారి ఎదుట **ఉదయం 10.30 ని॥లకు** హాజరై మీ అభ్యంతరములు తెలియజేసుకోవలెను. లేనియెడల ఈ దావా మీ పరోక్షమున తీర్మానించబడునని శ్రీకోర్టు వారి ఆదేశానుసారం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

చిత్తగించవలెను
యస్.వి.వి. సూర్యనారాయణ, B.Sc.,B.L.,
అడ్వకేట్, కొవ్వూరు & నిడదవోలు,
సెల్ : 94409 33563, 87905 27745

మహారాజశ్రీ కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
A.S. 212/2014
I.A. No. 389/2023
I.A. No. 390/2023

పిటీషనరు/ *Appellant:*
Pentapati Satyanarayana
AND
రెస్పాండెంట్లు:
Nunna Pattenna (died) and Others
R-8: Nunna Sri Lakshmi, D/o. Nunna Pattenna, G2, R/o. Door No. 10-3-33, Nunna Rivera Apartments, Meduri vari Street, Ramaraopeta, Kakinada.

పై నెంబరు అప్పీలులో 1వ రెస్పాండెంటు నున్న పట్టెన్న గారు చనిపోయినందున మిమ్ములను వారసులుగా చేర్పించమని మరియు LR పిటిషను దాఖలు చేయడంలో అయిన Abatment Setaside చేయించమని కోరుచూ పై పిటీషన్లు దాఖలు చేసి వున్నారు. సదరు పిటీషన్లులో మీ హాజరు నిమిత్తం **ది. 06-12-2023 వాయిదా అయి వున్నది.** మీకు ఆక్షేపణలు వున్న ఎడల ఆరోజు **ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరు అయి తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించడమగును.

పి.రామకృష్ణ
ఎం.సత్యనారాయణ
కాకినాడ **ఎం.చైతన్యకుమార్**
01-12-23 అడ్వకేట్స్, కాకినాడ

మహారాజశ్రీ 7వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 28/2021
O.S. No. 32/2021

Between:
Komarthi Suryanarayana ...*Petitioner / Plaintiff*
AND
Mortha Naga Mani and Others ...*Respondents/ Defendants*
R-2: Mortha Latha, D/o. late Moshe, Hindu, aged about 30 years, D.No. 19-2-1/179, Vambe Apartment, C/19, Opposite Church, Ademmadibba, Rajamahendravaram, East Godavari District, RJCJ.

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 11-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి **కె.జగదీష్‌కుమార్**
30-11-2023 అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ 7వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 388/2022

Between:
Manda Surya Kumari ...*Plaintiff*
AND
D-1: Kalluri Yashpal Reddy, S/o. Sesha Reddy, Hindu, aged 50 years, Business, R/o. D.No. 47-2-9, Chitturi Residency, Y.Junction, Gandhipuram, Rajamahendravaram, E.G.District.
D-2: Malluvalasa Eswara Rao, S/o. Satyanarayana, Hindu, Business, aged 52 years, Plot No. 112, LIG 17, Chitrapuri Colony, Jagiry Village, Munikonda, Puppalaguda, Hyderabad, Telangana State.
D-3: Gopisetty Veera Venkata Ramesh, S/o. Nageswara Rao, Hindu, Business, aged 55 years, D.No. 13-1484/1, B.C. Colony, Balaji Nagar, Arilova, Visakhapatnam, Visakhapatnam District. ...*1, 2, 3 Defendants*

పై నెంబరు దావాలో 1, 2, 3 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 14-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

జి.ఎస్.ఎస్.మురళీమోహన్
రాజమండ్రి **జి.వి.రామలక్ష్మి**
01-12-2023 అడ్వకేట్, రాజమండ్రి